విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 20 మే 2025 8 పేజీలు

యుద్ధప్రాతిపదికన సాగునీటి పనులు

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలి
- ప్రజలకు జవాబుదారీతనంలో అధికారులు, సిబ్బంది సేవలందించాలి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: జిల్లాలో సాగునీటి వనరులకు సంబంధించిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లా సమీక్షా సమావేశం నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, జడ్పీ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ పూడికతీత పనులు, ఉపాధి హామీ, తాగునీరు సరఫరా, రెవిన్యూ విద్య, ఉద్యానవన తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశం ఉందని, దీని కారణంగా వర్షాలు ముందుగా కురిసే అవకాశం ఉండడంతో కాల్వలు, చెరువుల్లో తూడు, పూడికతీత పనులు ఈనెలాఖరులోగా పూర్తిచేసి, శివారు ప్రాంతాలకు కూడా సాగు, త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ కాల్వలు, చెరువులకు సంబంధించి మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 3. 81 లక్షల జాబ్ కార్డులు జారీ చేసినట్టు తెలిపారు. గత సంవత్సరం కోటి 20 లక్షల పనిదినాలు కల్పించాలన్న లక్ష్యానికి కోటి 23 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత విద్యా ▶మిగతా 4లో..

వినతులను నాణ్యతతో పరిష్కరించాలి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నాణ్యతతో, సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, సిపిఓ త్రినాథ్, ఇతర

అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల ▶మిగతా 2లో..

గోదావరి గట్టు...ఆక్రమణల పుట్ట

ఆధ్యాత్మిక కేంద్రం..వ్యాపారమయం

విశాలాంధ్ర -కొవ్వూరు : విజ్జేశ్వరం నుంచి పోలవరం వరకు ఉన్న అఖండ గోదావరి కుడి గట్టుపై అక్రమ నిర్మాణాలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఒకవైపు ఇసుక ర్యాంపులు మరోవైపు శాశ్వత కట్టడాలతో గోదావరి గట్టు దర్శనమిస్తోంది. ఉదాహరణకు 2014లో కొవ్వూరు మండలంలో కొవ్వూరు, ఔరంగాబాద్, వాడపల్లిలో ఐదేసి ర్యాంపుల చొప్పున ఉండేవి. తర్వాత 2019లో జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 15

ర్యాంపుల స్థానంలో 150 ర్యాంపులు దర్శనమిచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ తప్పులను సరిదిద్దుతారన్న ఆశలు పలువురులో నెలకొన్నాయి. ఈ కూటమి వచ్చిన తర్వాత కూడా అవే ర్యాంపులు కొనసాగడంతో పాటు మరిన్ని ఏర్పాటు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా కొవ్వూరు మండలం కుమార్ దేవం ఇరిగేషన్ స్థలంలో గుంటూరుకు చెందిన ఒక వ్యక్తి ఆక్రమణలకు పాల్పడుతూ గెస్ట్ హౌస్ నిర్మించారు. తాళ్లపూడి మండలంలో కూడా పలు అనధికార ర్యాంపులు నడుస్తున్నా యని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా వారికి అనుగుణంగానే వ్యవహరించాల్సి వస్తుందని ఇరిగేషన్ అధికారులు సమాధానం చెబుతున్నట్లు సమాచారం.

రాబోయే పుష్కరాల నిర్వహణపై నీలి నీడలు

అతికొద్ది కాలంలోనే గోదావరికి పుష్కరాలు వస్తున్నాయి ఇప్పటికే ▶మిగతా 2లో..

పంచాయతీ ఆస్తుల రక్షణకు కసరత్తు

- పెద్దల ఆక్రమణల్లో లక్షలాది విలువైన ఆస్తులు
- మండల కేంద్రాల్లో, పట్టణానికి చేర్చి ఉన్న గ్రామాల్లో ఆక్రమణల భూముల విలువ కోట్లల్లోనే
- జిల్లాలోని సుమారు 409 పంచాయతీల్లో ఎక్కడ చూసినా ఆక్రమణలే
- విస్తుపోతున్న అధికారులు
- అధికారుల ఉదాసీనతతో చల్లగా వాటికి రిజిస్ట్రేషన్లు
- హైకోర్టు ఆదేశాలతో పంచాయతీ ఆస్తుల గుర్తింపు
- స్వాధీనానికి హై పవర్ కమిటీ

విశాలాంధ్ర -భీమవరం: గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశాలతో జిల్లా స్థాయి హై పవర్ కమిటీ కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యవేక్షణలో రంగంలోకి దిగి కసరత్తు ప్రారంభించింది. పంచాయతీ ఆస్తుల రక్షణకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆక్రమణల గుర్తింపు, వాటి తొలగింపు పురోగతిని సమీక్షించడానికి రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణపై ఇటీవల జిల్లా స్థాయి హైపవర్ కమిటీ సమావేశమై విధివిధానాలపై చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పంచాయతీ ఆస్తులను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. కేటగిరి "ఏ" లో స్వంతం, భూసేకరణలోని ఆస్తులకు సంబంధించిన సాధారణ రోడ్లు, డ్రెయిన్లు, పశువుల పౌండ్లు, పశువుల షెడ్లు, సాధారణ మార్కెట్ ప్రాంతాలు, లేఅవుట్లలో 10 శాతం ఖాళీ స్థలాలు, ఉన్న పార్కులు, గ్రామ పంచాయతీలు కొనుగోలు చేసిన భూములు ఉంటాయి. కేటగిరి "బి" లో బహుమతులు, విరాళాలు, గ్రామ పంచాయతీలకు భూముల బదిలీ ద్వారా వచ్చినవి ఉంటాయి. కేటగిరీ "సి" లో గ్రామ పంచాయతీల్లోని ప్రభుత్వ వాటర్ వర్క్స్, కాలువలు, డ్రైన్లు, తటాకాలు, చెరువులు, రిజర్వాయర్లు, ట్యాంకులు, సిస్టర్న్లు, ఫౌంటైన్లు, బావులు, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ట్యాంకులు, చెరువు గట్లు, నీటి వనరులు, దహనం, శ్మశాన వాటికలు, పశువుల దొడ్లు, బండ్లు నిలుపు స్థలాలు ఉన్నాయి. కేటగిరీలు ఎ, బి వర్గంలో గుర్తించిన భూములకు సంబంధించిన భూముల రక్షణ బాధ్యత గ్రామ పంచాయతీపై మాత్రమే ఉంటుంది. కేటగిరీ 'సి' భూములకు సంబంధించిన భూముల రక్షణ గ్రామ ▶మిగతా 2లో..

అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

విశాలాంధ్ర -బుట్టాయిగూడెం: అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ భవనాన్ని రెవెన్యూ,పోలీసు సిబ్బంది కూల్చి వేసిన ▶మిగతా 2లో..

వాటర్ ట్యాంకర్లు ప్రారంభించిన మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర-చాట్రాయి: ప్రజల సేవలో కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి గ్రామంలో ఆదివారం రాత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కొలుసు

పార్థసారధి కృష్ణ మిల్క్ డైరీ సంస్థ , బసవా రెడ్డి ఇరువురు పంచాయతీకి బహుకరించిన సుమారు రూ. 6లక్షల ఖరీదైన 2 త్రాగునీటి వాటర్ ట్యాంకర్లుప్రారంభిం చారు. గ్రామంలో త్రాగునీరు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి బసవా రెడ్డి, కృష్ణ మిల్క్ వారు సుమారు రూ,6 లక్షల రూపాయల విలువైన త్రాగునీటి ట్యాంకర్లు గ్రామ పంచాయతీకి అందజేశారు. సమాజంలో ఆర్థికంగా ఎదిగిన వ్యక్తులు సమా జాభివృద్ధిలో భాగస్వాములు కావడం నిజంగా అభినందించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్, మండల అధికా రులు, తెలుగుదేశం కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఇటీవల జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం వద్ద కారు ప్రమాదంలో మృతిచెందిన ముప్పిడి ప్రసాద్ కుటుంబ సభ్యులను పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పరామర్శిం చారు. ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు ముప్పిడి

చినబాబుకు ప్రసాద్ స్వయాన తమ్ముడు కావడంతో కన్నీరు మున్నీరు అవుతున్న చిన్న బాబు, ప్రసాద్ల కుటుంబాలకు బాలరాజు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, దుగ్గిన శ్రీను, మేడిన కన్నయ్య, ఏపూరి సతీష్, సంకు మధుబాబు, విజయ్, జన సైనికులు ఉన్నారు.

ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ ఈ ఏపీ సెట్ ప్రవేశ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. రెండు షిఫ్టులకు గాను ఒక్కో షిఫ్ట్ కు వంద

మంది చొప్పున కేటా యించగా ఉదయం జరిగిన మొదటి షిఫ్ట్ లో 13 మంది, మధ్యాహ్నం జరిగిన రెండో షిఫ్ లో ముగ్గురు గైర్హాజరయ్యారని కళాశాల పరీక్షల కన్వీనర్, టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎన్ గోపాలకృష్ణమూర్తి చెప్పారు. 19 ,20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సు సంబంధించి ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

అమలుచేయాలి (1వ పేజీ తరువాయి)

స్థలంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కురసం సూర్యచంద్ర రావు అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ ప్రాంత ప్రజల తలరాతలు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే నేటికీ సరైన రోడ్డు వ్యవస్థ లేదని, ఉన్న రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయన్నారు. గిరిజన సమస్యల కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ పాలకులు సమస్యలకు పరిష్కారం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని కోరారు. జూలై 5,6,7 తేదీలలో చింతలపూడిలో జరిగే సిపిఐ ఏలూరు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య,సిపిఐ నాయకులు బేతి కిషోర్, మడకం దుర్గారావు, తెల్లం మునీశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు కురసం రామలక్ష్మి, బుద్ధుల ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల పుట్ట

(1వ పేజీ తరువాయి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కరాల నిర్వహణను ప్రతిష్ఠాత్మంగా తీసుకొని ప్రణాళికలను రచించు కుని ముందుకు వెళుతున్నాయి ఈ నేపథ్యంలో గోదావరి గట్లు కాస్త ఇసుక ర్యాంపులమయం కావడంతో పుష్కరాల నిర్వహణపై నీలి నీడలు అలముకున్నాయి. దీనికి ఉదాహరణగా గత పుష్కరాల సమయంలో భక్తుల సౌకర్యార్థం కొవ్వూరు టోల్గేట్ వద్ద ఉన్న గోదావరి గట్టును ఘాటుగా ఏర్పాటు చేసి పుణ్య స్నానాలు ఆచరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. ఆ ఘాట్ లో కూడా పెద్ద సంఖ్యలో ర్యాంపులు ఏర్పడ్డాయి. ఈ ఘాటు కొవ్వూరుకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఆధ్యాత్మిక కేంద్రం.. వ్యాపార కేంద్రంగా మారింది

కొవ్వూరు గోదావరి ఒడ్డున ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గోపాదాలరేవు కూడా వ్యాపార కేంద్రంగా మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పలు దేవాలయాలతో పాటు అక్రమ కట్టడాలు నిర్మాణం అయ్యా యన్న ఆరోపణ ఉన్నాయి. ఇక్కడ ఒక మెలిక ఉంది అదేమిటంటే గోదావరి కి ఒడ్డుకు కొంతమంది ప్రైవేట్ స్థలాలు ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని ఇరిగేషన్ అధికారులు ఉపయోగించుకొని వారిని ప్రశ్నిస్తే అది వారి సొంత స్థలం అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఇరిగేషన్ వద్దఉన్న భూ రికార్డులు, రెవిన్యూ శాఖ వద్ద ఉన్న రికార్డులను పరిశీలిస్తే వాస్తవంలో బయటకు వస్తాయని పలువురు నిపుణులు చెబుతున్నారు.

గోదావరి బండపై అక్రమ నిర్మాణాలు

2003 పుష్కరాల సమయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం గోదావరి ఒడ్డున ఉన్న కొవ్వూరుకు ఇబ్బంది కలుగకుండా రిటైనింగ్ వాల్ నిర్మించారు. దీంతో పాటు టోల్ గేట్ దగ్గర నుంచి గోదావరి మాత విగ్రహం వరకు గోదావరి బండను ఏర్పాటు చేసి అందులో మొక్కలు నాటి పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేసి ఒక మంచి పార్కుగా ఏర్పాటు చేశారు. బండ సరిహద్దుపైఇరిగేషన్ స్థలంలో ఒక భారీ ప్రార్థన మందిరం నిర్మితమైంది. ఈ విషయమై ఆ ప్రార్థన మందిరమునకు చెందిన ఒకే వ్యక్తితో కొందరుమాట్లాడగా ఈ భూమి తన సొంతమని నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇరిగేషన్ మున్సిపాలిటీల నుంచి అనుమతి తీసుకున్నట్లు చెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా ఆక్రమణల పట్ల చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ తరాలకు గోదావరి గట్టు అనేది తెలియకుండా పోతుందని సీనియర్ సిటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరిష్కరించాలి

(1వ పేజీ తరువాయి)

అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పెన్షన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 418 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

కసరత్తు

(1వ పేజీ తరువాయి)

పంచాయతీతో పాటు రెవెన్యూ శాఖకు కూడా ఉంటుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ మెజర్మెంట్ బుక్, ఫీల్డ్ సర్వే అట్లాస్, ఫీల్డ్ ఇన్స్పెక్షన్ల ఆధారంగా గ్రామ పంచాయతీల భూమి ఆస్తుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచా యతీ కార్యదర్శులకు అవసరమైన సమాచా రాన్ని అందించాలని ఇప్పటికే తహసీల్దార్లకు ఆదేశాలు అందాయి. భూముల జాబితా వివరాలను పొందిన తర్వాత పంచాయతీ కార్యదర్శి గ్రామ సభను సమావేశపరిచి సమాచారాన్ని ధ్రువీకరించి తదుపరి గ్రామ పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, భూమి జాబితా వివరాలను చర్చించి, తీర్మానం చేయించి వాటిని ఆమోదింప చేయాలి. గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాల్లో ఏవైనా అభ్యంతరాలు వస్తే, నమోదు చేయబడిన ఆధారాల ప్రకారం వాటిని పరిష్కరించడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఆమోదించిన గ్రామ పంచాయతీ భూమి జాబితా వివరాలను జిల్లా గెజిట్లో ప్రచురించి, ఆ సమాచారాన్ని వెబ్ సైట్లో ఉంచి ఎప్పటికప్పుడు నవీకరించడానికి అన్ని ఫార్మాట్లు సిద్ధం చేస్తున్నారు. పంచాయతీ ఏదైనా ఆస్తి ఆక్రమణలో ఉంటే పంచాయతీ కార్యదర్శి సంబంధిత పార్టీకి నోటీసును అందించి విచారించి, ఆక్రమణ తొలగింపు నకు ముందు పంచాయతీ కార్యదర్శి తగిన ఉత్తర్వులను జారీ చేయడానికి, ఆక్రమణలు తొలగింపు సందర్భంలో పోలీస్ సహకారం తీసుకోవడానికి కార్యదర్శులకు మార్గదర్శకాలు అధికారులు పంపించారు. తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా తన అధికార పరిధిలోని గ్రామ పంచాయతీ ఆస్తులను రక్షించడానికి డివిజనల్ పంచాయతీ అధికారి ఈ కేసులపై నెలవారీ సమీక్ష నిర్వహించడానికి, డీఎల్పీఓ జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చిన నివేదికలను రెండు నెలలకు ఒకసారి జిల్లా పంచాయతీ అధికారి కేసులను సమీక్షించడానికి విధివిధానాలు రూపొందించారు. సదరు ఆస్తులను సంరక్షించడం, వాటి వివరాలు శాశ్వత రిజిస్టర్ లో లిఖించడం వాటి వివరాలను సంవత్సరంలో కనీసం రెండుసార్లు గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాలలో ధ్రువీకరించేలా ఆయా పంచాయితీలకు ఆదేశాలు వెళ్లాయి. గ్రామ పంచాయతీల పరిధిలో ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా, సాగునీటి డ్రైన్స్, కాలువలకు సంబంధించిన ఆక్రమణలను గుర్తించి, సర్వే చేసి జాబితాను రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులకు కూడా ఆదేశాలు వెళ్లాయి. ఇదిలా ఉంటే చర్యల్లో భాగంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో ఆదివారం ఇరిగేషన్ ఆక్రమిత స్థలాలను స్వయంగా పరిశీలించి తగు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలి

విశాలాంధ్ర- కైకలూరు: పాఠశాలలలో తెలుగు మీడియంను కొనసాగించాలని డిఆర్టియు కైకలూరు నియోజకవర్గ ప్రతినిధి జీవీఎస్ రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రంలో విద్యార్థులైన మన పిల్లల భవిష్యత్తు తెలుగు మాధ్యమం ద్వారానే మొదలవు తుందన్నారు. ఏ విద్యార్థి అయినా విషయ పరిజ్ఞానాన్ని వారి మాతృభాష ద్వారానే గ్రహించ గలరని పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకుండా విద్యార్థులపై ఇతర భాషలను బలవంతంగా ప్రయోగం చేయరాదన్నారు. విద్యార్థి

తన మాతృభాష ద్వారానే సెకండరీ పాఠశాల వరకు విద్యను కొనసాగిం చితే తప్ప వారు విద్యలో రాణిస్తారని తెలిపారు. తమిళం,కన్నడం, ఒరియా లాంటి ఇతర భాషల మాధ్యమాలు కూడా మనం కొనసాగిస్తున్నప్పుడు మనం మాతృభాషని కొనసాగించకపోవడం దారుణం అన్నారు. తమిళనాడు వారు వారి తమిళం తప్ప ఇతర భాషల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించట్లేదని, కనీసం జాతీయభాష హిందీ ని కూడా అనుమతించట్లేదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని,ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తెలుగు విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

టీడీపీ బలోపేతానికి తుది శ్వాస వరకు పనిచేసిన రమేష్

విశాలాంధ్ర-కైకలూరు: తెదేపా కైకలూరు నియోజకవర్గ కో కన్వీనర్, టెలికం బోర్డు సభ్యుడు తేరా రమేష్ తుది శ్వాస వరకు టిడిపి బలోపేతం కోసం పనిచేశారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఇటీవల కన్నుమూసిన తేరా రమేష్ కుటుంబ సభ్యులను కైకలూరు

మండలం యామవరప్పాడులోని నివాస గృహంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్తో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం పరామర్శించారు. రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలుగుదేశం పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. దివంగత తేరా రమేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలిపోయిన ఇన్వర్టర్లు

విశాలాంధ్ర - కుక్కునూరు : రెండు రోజుల క్రితం పలు చోట్ల వర్షం, పిడుగులు పడిన కారణంగా కుక్కునూరు మండలంలో భారీ సంఖ్యలో ఇన్వర్టర్లు కాలిపోయాయి.సుమారు 50 నుంచి 60 వరకు ఇన్వర్టర్లు కాలిపోయాయి. ఫ్రిజ్ లు,లైట్లు,ఫ్యాన్లు కూడా కాలిపోయాయి. ఒక్కొక్క ఇన్వర్టర్లు రిపేర్ చేయడానికి రూ.1500 నుంచి రూ.2500 వరకు ఖర్చు అవుతుందని మెకానిక్లు చెబుతున్నారు. సోమవారం కూడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ పిడుగుల శబ్దాలతో వర్షం పడింది. రెండు రోజుల నుంచి కుక్కునూరు గ్రామ ప్రజలను లోవోల్టేజి విద్యుత్ సమస్య వేధిస్తోంది.ఓ వైపు ఎండలు దంచి కొడుతుంటే.. మరో వైపు రెండు రోజులు నుంచి పడుతున్న ఇటువంటి పిడుగుల శబ్దాలు గతంలో ఎన్నడూ వినలేదని పిడుగు శబ్దాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయని వయసు పైబడిన వారు వాపోతున్నారు.

21న నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు

విశాలాంధ్ర - నరసాపురం: నియోజకవర్గ స్థాయిలో టీడీపీ మినీ మహానాడు కార్యక్రమాన్ని ఈ నెల 21న మధ్యాహ్నం 3గంటలకు నరసాపురం పట్టణం 25వ వార్డు వీవర్స్ కాలనీ లో నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్) సభ్యులు ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పార్టీ ముఖ్య నేతలు హాజరు అవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

పిజిఆర్ఎస్‌లో 248 అర్జీలు రాక : కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఏలూరు కలెక్టరేటు గోదావరి

సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొని ప్రజల నుంచి 248 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు, డిఆర్డిఎ పిడి ఆర్.విజయ రాజు,ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్, శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరిం చేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులను ప్రత్యేక శ్రద్ధపెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలని కలెక్టర్ చదల వాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి

వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ముఖా ముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 172 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి చిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎం సివిల్ సప్లై స్ టి.శివరామ ప్రసాద్, డిఎంఅండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

23న రాయల్ క్లబ్ సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - నరసాపురం: రాయల్ క్లబ్ నరసాపురం సర్వసభ్య సమావేశం తెలగా కళ్యాణ మండపంలో ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు జక్కం బాబ్జి తెలిపారు. జాతీయ రాయల్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో 2025- 2026 నూతన కార్యవర్గం ఎన్నుకుంటారన్నారు. పలు విషయాలు పై సమావేశంలో చర్చిస్తామన్నారు. కార్యవర్గ సభ్యులంతా తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

ఉపాధి హామీ కూలీలకు రూ.700 ఇవ్వాలి

విశాలాంధ్ర-పెంటపాడు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం శ్రామికులకు సంవత్సరానికి వంద రోజులు పని కల్పించడంలో అధికార యంత్రాంగం తీవ్ర అన్యాయం చేసిందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణ్ రావు అన్నారు. సోమవారం పెంటపాడు మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన ఉపాధి కూలీలను కలిసి పని ప్రదేశాల్లో శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ చట్టం దేశంలో ఉన్న కష్ట జీవుల శ్రామికుల కోసం త్యాగధనుల పోరాటాల ఫలితంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం 2005లో వామపక్షాల మద్దతుతో ఈ చట్టం తీసుకొచ్చారని అన్నారు. చట్ట ప్రకారం నిధులు కేటాయింపు, పనిముట్లు పంపిణీ, రోజువారి కూలీ వేతనం, పని ప్రదేశాల్లో సౌకర్యాలు రాను రాను తగ్గిస్తున్నారని విమర్శించారు. నిరుపేద శ్రామికులకు వరంగా ఉన్న ఈ చట్టాన్ని వారికి దూరం

చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో యాంత్రికరణ పద్ధతులు వచ్చిన తర్వాత నిరుపేదలకు వ్యవసాయ పనులు లేక మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు తప్పనిసరి అయ్యిందని, అందువలన శ్రామికులు ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదోన్నతుల విషయంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఏపీ జెఏసీ జోనల్ చైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ కోరారు. ఈ మేరకు ఇందుకు అనుగుణంగా తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా డీఆర్సీ మీటింగ్ సమావేశానికి హాజరయ్యేందుకు సోమవారం ఏలూరు విచ్చేసిన పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి ఉద్యోగ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కొడమంచిలి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీలో ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేసేందుకు విడుదల చేసిన గెజిట్లో పదోన్నతి ప్రక్రియలో రిజర్వేషన్ అమలు చేయాలని ఉందని, ఐతే ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.46లో పదోన్నతి అంశాన్ని పొందుపరచడం మరిచారన్నారు. దీని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు పదోన్నతిలో రిజర్వేషన్

అమలు కాక నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన చేసి మంగళవారం అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే క్యాబినెట్ లో చర్చించి జీవో విడుదల చేయాలని యూనియన్ నాయకుడు బొల్లిపోగు మధు శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మెరిపో సూరిబాబు, నీడా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ రైతుల సమస్యలు సీఎం దృష్టికి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పోలవరం ఏజెన్సీలో సొసైటీలలో బకాయిలు ఉన్న రైతుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సొసైటీ రైతులు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. సొసైటీలలో బకాయి ఉన్న రైతులు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించి, చనిపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జీలుగుమిల్లి సొసైటీలో ఇద్దరు ఉద్యోగులకు నోటీసులు పంపామన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొసైటీ రైతుల సమస్యలపై సమీక్షించనున్నట్లు తెలిపారు. రైతులు

దేశానికి వెన్నెముక అయితే రైతులను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, రైతులు ఎంఢ్ర రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ ద్వారా నియమించాలి

విశాలాంధ్ర - బుట్టాయగూడెం: ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను అర్హులైన నిరుద్యోగ గిరిజన అభ్యర్థులతో ప్రత్యేక డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం ఐదో రోజుకు చేరింది. ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మన్నవ కృష్ణ చైతన్య సందర్శించి పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేక డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో జీఓ నెంబర్ 3 అమలుకు నోచుకోకపోవడం వలన గిరిజనులకు అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 3 ను కూటమి ప్రభుత్వం పునఃరుద్ధరణ చేసి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య,సిపిఐ నాయకులు బేతి కిషోర్,మడకం దుర్గారావు,తెల్లం మునీశ్వరరావు ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు కురసం రామలక్ష్మి, బుద్ధుల ముత్యాలమ్మ, నడపాల సోమరాజు, అచ్చియ్యపాలెం కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

ఉపాధ్యాయ జేఏసీ

విశాలాంధ్ర -భీమవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక 21వ తేదీన జరుపతలపెట్టిన ఏలూరు డీఈవో కార్యాలయం ముట్టడిపై సోమవారం సన్నాహ

సమావేశం నిర్వహించారు. విద్యా రంగం పరిరక్షణకు, ఉపాధ్యాయులు అపరిష్కృత డిమాండ్ల సాధనకు దశల వారీగా పోరాటం నిర్వహించాలని జెఏసి నాయకులు రోడ్ మ్యాప్ రూపొందించారు. బుధవారం డిఇఒ కార్యాలయం ముట్టడి, 23న విజయవాడ సిఎస్ఇ కార్యాలయం ముట్టడి కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. పి.ఆర్.వి.ఎస్.సాయి వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెఏసి నాయకులు పి.ఎస్.విజయ రామరాజు, ఎ కె వి రాంభద్రం, జి. ప్రకాశం, పి.వి.ఎస్.ఎస్.బి.రమణారావు, ఎం.శ్రీనివాసరావు, చలం, క్రాంతికుమార్, జి.రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

విశాలాంధ్ర – పాలకోడేరు : పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామానికి చెందిన ఆళ్ల రమేష్ బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో సోమవారం భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. బలరామరాజు నేతృత్వంలో దాడులు నిర్వహించారు. అతని వద్ద ఏడు మద్యం సీసాలు లభ్యం కావడంతో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బలరామరాజు మాట్లాడుతూ తమ సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడులలో ఆయనతోపాటు ఎస్సైలు ఉమామహేశ్వరరావు, సునీల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సోమవారం భారత త్రివిధ దళాలకు మద్దతుగా 500 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ హాజరయ్యారు. కొయ్యలగూడెం ప్రధాన కూడలి నుండి రోటరీక్లబ్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా జయహో ఆపరేషన్ సింధూర్, భారత్ మాతాకి జై, అంటూ నినాదాలు పలికారు. అనంతరం ప్రధాన సెంటర్లో శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లో గత నెల 22న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మృతి చెందారని, దీంతో ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను భారత్ ధ్వంసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘల దేవి, బొల్లిన నిర్మల కిషోర్, ఎస్ఆర్ఆర్పి సుభద్రాదేవి, చింతల వెంకటరమణ, జనసేన పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్ , కూటమి పార్టీల నాయకులు, ఎంపీడీవో కిరణ్ కుమార్, తాసిల్దార్ చల్లన్న దొర, ఎస్సై చంద్రశేఖర్, పంచాయతీరాజ్ డి ఇ సీతయ్య, డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడి కేంద్రాల సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ అంబేద్కర్ విగ్రహం నుండి,మోడ్రన్ కేఫ్ పోలీస్ ఐలాండ్ వరకు తిరంగా ర్యాలీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో

అమరవీరుల సంస్మరణార్థం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,తెదేపా భవన నిర్మాణ కార్మికుల చైర్మన్ వలవల బాబ్జీ ,బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అహర్నిశలు మైనస్ డిగ్రీల చలిలో దేశాన్ని కాపాడుతున్న సైనికుల కొరకు భారతదేశ ప్రజలు వెన్నంటి ఉన్నారని అన్నారు. యుద్ధంలో అమరులైన మన భారత దేశ సైనికులకు ఈ తిరంగా ర్యాలీ ద్వారా ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు,బిజెపి,తెలుగుదేశం, జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు,వీర మహిళలు, పాల్గొన్నారు.

భీమవరం: పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీ కారంగా భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతుగా భీమవరం సిఎస్ఎన్ కళాశాల విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జయహో భారత్ అంటూ నినాదంతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చిడే సత్యనారాయణ మాట్లాడుతూ పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపుదాడులు చేసి విజయవంతమైన

సైనికులకు సెల్యూట్ అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్ కు కేంద్ర ప్రభుత్వం గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా నకుమల్ల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి వడుపు గోపి, గెద్దం భాస్కరరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జీసీసీ మేనేజర్‌గా రాజయోగి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: కోట రామచంద్రపురం గిరిజన సహకార సంస్థ మేనేజర్‌గా చెరుకూరి వెంకట రాజయోగి నియమితులయ్యారు. ప్రస్తుతం కన్నాపురం జిసిసి కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజయోగిని జీసీసీ మేనేజర్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా నియమిస్తూ విశాఖపట్నం జీసీసీ ప్రధాన కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు అందినట్లు అధికారులు తెలిపారు.

కల్తీ మద్యం మరణాలపై దర్యాప్తునకు ఆదేశాలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : 2022 సంవత్సరంలో కల్తీ సారా సేవించి 20 మంది మృతి పై లోతుగా దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.కల్తీ మద్యం అనుమానాల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్ నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు.సభ్యులుగా అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్,ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావులను నియమించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులపై అధ్యయనం చేసి అసహజ మరణాలకు బాధ్యులను గుర్తించాలని ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం.

పిప్పర కాల్వలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం పిప్పర - భీమవరం ప్రధాన రహదారిలో దుర్గమ్మగుడి ఎదురుగా గల ఉండికాలువ

రేవులో సుమారు 60 సంవత్సరాల వయసుగల గుర్తుతెలియని వృద్ధుడు మృత దేహం లభ్యమైనట్లు గణపవరం ఎస్ఐ ఎ. మణికుమార్ సోమవారం తెలిపారు. పిప్పర విఆర్ఓ ఎస్‌టి పి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే గణపవరం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

వేసవి విజ్ఞాన తరగతులను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను వినియోగించు కోవాలని గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్ తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్ర

మంలో భాగంగా సోమవారం విద్యార్థులకు నీతి పద్యాలు, కథలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో విద్యార్థులకు కథలు, కథనాలు, సృజనాత్మకత కృత్యాలతో పాటు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవరచుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం గునుపూడి లో వేంచేసి యున్న పంచారామక్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్టు నకు భీమవరం వాస్తవ్యులు నామన విజయ రామ మోహన్, సుజా నాగ వెంకట శ్రీదేవి దంపతులు రూ.50,558, మండెల రామాంజనేయులు, బేబి సరోజని దంపతులు రూ.50,558 శాశ్వత అన్నదానం పథకం నిమిత్తం విరాళంగా అందించారని ఆలయ ఈవో రామకృష్ణ రాజు తెలిపారు.

కెఎస్ జవహర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఎస్సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం కొవ్వూరులో ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంతో కష్టపడి తెలుగుదేశం పార్టీ బలో పేతానికి కృషి చేశారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ వెంటే ఉండి కష్టపడిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గొల్ల మందల మాట్లాడుతూ జవహర్‌కు పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లాగు ప్రకాష్, కలపాల శ్రీనివాసరావు, జొన్నకూటి శ్రీనివాసరావు, కడిమి రాజేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ABDUL SABRULLA KHAN (New Name), S/O ABDUL SAMAD KHAN,** Previously Called **SABRULLA KHAN (Old Name),** Resident of D.No:16A-7-2, Sivalayam Street, Tangellamudi, Eluru, Eluru Dt., Pin-534005, Andhrapradesh. I have changed my name from **SABRULLA KHAN (Old Name) To ABDUL SABRULLA KHAN (New Name)** for all practical purposes.

సాగునీటి పనులు (1వ పేజీ తరువాయి)

సంవత్సరంలో 13 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ స్కూల్స్ లో డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కలిగించడం, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ అనంతరం ప్రభుత్వ పాఠశాలలలో చేర్చే విధంగా తల్లితండ్రులకు అవగాహన కలిగించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇటీవల పోలవరంలో వైద్య సేవల లోపం కారణంగా ఒక గర్భిణీ మరణించిన ఉదంతం పై మంత్రి స్పందించారు. ఈ విషయంపై విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి పనులు పునరావృతం కాకుండా వైద్యాధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన పంటలను మరింత విస్తీర్ణంలో సాగుచేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉద్యానవన పంటలలో 80 శాతం ఆయిల్ పామ్, 10 శాతం కోకో, 10 శాతం ఇతర ఉద్యానవన పంటలు సాగవుతున్నాయన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటకు ఎంతో అనుకూలమైన పరిస్థితులు ఉన్న కారణంగా ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు జిల్లా, మండల స్థాయిలో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్,ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

TADEPALLIGUDEM MUNICIPALITY

E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.2422/E1/2023-24 Dated : 19-05-2025

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Engage Hydraulic Excavator (200 Chain Machine) of Latest Model (2015 to 2025) on Hire Basis of Leveling and Sectioning the Muncipal Solid waste-1, work-1	General Funds	11.00	20-05-2025	03-06-2025

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site **https://tender.apeprocurement.gov.in.**

Sd/- Commissioner,
Tadepalligudem Municipality

పేరు మార్పు

నేను, గజ్జల చందు, వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం: 28-1-127/1, శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ, శాంతినగర్, ఏలూరు వద్ద నివసిస్తున్నాను, ఈ ద్వారా ప్రకటిస్తున్నాను నా తండ్రి అసలు పేరు **గజ్జల వెంకట రామకృష్ణ నాయుడు** అని పేర్కొనబడాలి, **గజ్జల రాంబాబు** అనేది నా తండ్రి పిలుపు పేరు మాత్రమే, కావున **గజ్జల చందు అనే నేను గజ్జల వెంకట రామకృష్ణ నాయుడు** కుమారుడిగా గుర్తించబడాలి అని ప్రకటిస్తున్నాను. ఈ మార్పు **17-05-2025** నాటి నుండి అఫిడవిట్ ప్రకారం, నోటరీ కె.వి.పి. మాధవ రావు సమక్షంలో ఏలూరు వద్ద ప్రమాణపత్రం ద్వారా ధృవీకరించ బడినది. ఈ నవరణ అన్ని రికార్డులు, చట్టపరమైన మరియు అధికారిక పత్రాల్లో వర్తించును.

పూడికతీత పనులు పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : బిక్కవోలు మండలం పందలపాక,కొమరిపాలెం పరిధిలోని కాకినాడ కెనాల్‌లో ఉపాధి హామీ పథకం కూలీలతో జరుగుతున్న పూడికతీత పనులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం సోమవారం కొమరిపాలెంలో పూడిక, ఆక్రమణకు గురైన ఆర్ అండ్ బి పిల్ల కాల్వను ఎమ్మెల్యే నల్లమిల్లి ఎన్డీఏ నేతలతో కలిసి పరి శీలించారు. తక్షణమే వీటిపై తగు చర్యలు తీసు కోవాలని అధికారులను ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పడాల వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిష్కళంక త్యాగధనులు నీలం సంజీవరెడ్డి

విశాలాంధ్ర - అనపర్తి : దేశానికి, రాష్ట్రానికి గణనీయమైన సేవలు అందించిన నిరుపమాన, నిష్కళంక త్యాగధనులు మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా రామవరంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి పూల మాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కర్రి చిన్నారెడ్డి ,ఇంకా పలువురు ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్య పై అర్జీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్‌ను ఎంపీడీవో ఎం భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పి జి ఆర్ ఎస్ ఐదు అర్జీలు వచ్చాయని అన్నారు. వీటిలో సీతానగరం గ్రామంలో గల రెవెన్యూ కార్యాలయం వద్ద గల ఇళ్ల సమస్య ఉందని అదే గ్రామానికి చెందిన వ్యక్తి సమర్పించాడు. మురికి నీరు, పాస్ బుక్‌లో పేరు మార్పు, వంటి అర్జీలు వచ్చాయన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేయడం జరిగిందని సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

ఎండార్స్‌మెంట్‌పై దృష్టి సారించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అందచేసిన అర్జీల విషయంలో ఫిర్యాదుదారుకు ఎండార్స్మెంట్లు అందడం లేదన్న ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, రెవెన్యూ అధికారి సీతారామ మూర్తి, ఇతర అధికారులు అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆడిట్ నివేదిక ప్రకారం 50 శాతం మంది ఫిర్యాదుదార్లకు ఎండార్స్మెంట్ చేరడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయని, ఇటువంటి ఫిర్యాదులు రాకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో , వివిధ విధాలుగా వస్తున్న అర్జీలను స్వీకరించడం, వాటికి ఎండార్స్మెంట్ తప్పక ఇవ్వాలని , సంబంధిత ఫిర్యాదు దారుకు చేరేలా శ్రద్ధ వహించాలని సూచించారు. పరిష్కారం చూపలేని అంశాలకు కారణాలు తెలపాలని లేకుంటే సీఎమ్ఓ నుంచి వీటిపై పదేపదే ఆదేశాలు వస్తూనే ఉంటాయన్నారు. రెవెన్యూ 127 , పంచాయతీ రాజ్ 40 , పోలీసు 30 , వ్యవసాయ 16 లు ఇతర శాఖలు 73 అర్జీలు స్వీకరించడం జరిగింది. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను (ఆర్టిఫిషియల్ లింబ్) కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సమకూర్చిన రూ. 25వేల విలువైన ఈ కృత్రిమ అవయవాలను ముగ్గురు మహిళలు, ఒక పురుషునికి కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. పీజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వోటి సీతారామ మూర్తి, సిపివో ఎల్ అప్పలకొండ, డీఆర్డిఏ పిడి ఎన్‌వివిఎస్ మూర్తి, ఇంచార్జీ డి ఎస్వో ఎమ్ఆర్ఆర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కడియం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జూన్ 5న విజయవాడలో నిర్వహించే మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలకు అధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు పి రవికుమార్ పిలుపునిచ్చారు. కడియం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో సోమవారం రాష్ట్ర కౌన్సిల్ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అలాగే కడియం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, డాక్టర్ హేమ శిరీష, డాక్టర్ టీవీ శ్రీధర్, రాజమండ్రి రూరల్ అసోసియేట్ ప్రెసిడెంట్, డాక్టర్ మోహన్ వంశీ, డాక్టర్ ఇతిహాసన్, ఏ రవికుమార్, శ్రీమతి బాపనమ్మ మరియు నర్సింగ్ పారా మెడికల్ సపోర్టింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ

విశాలాంధ్ర - తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ తాళ్ళరేవు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాళ్ళరేవు పంక్షన్ హల్‌లో నడింపల్లి సూర్యనారాయణ రాజు (వినోద్) అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు, 2000 సంవత్సరంలో ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ వారి ప్రతిపాదనతో 30 మంది సభ్యులతో లయన్ డివియస్ రాజు (రమేష్) ప్రతిష్టించబడి నేటికీ 78 మంది సభ్యులతో జిల్లా 316 బిలో ఉన్న లయన్స్ క్లబ్‌ల్లో ప్రతీరోజూ సేవాకార్యక్రమం చేసే క్లబ్‌గా తాళ్ళరేవు క్లబ్ గుర్తింపు తెచ్చుకుంది అని లయన్స్ జిల్లా గవర్నర్ ఈశ్వర్ కుమార్ అన్నారు. అనేక పర్మినెంట్ ప్రాజెక్ట్‌లు నిర్వహిస్తూ, తాళ్ళరేవు ఆసుపత్రిలో ప్రతీ బుధవారం గర్భిణీ స్త్రీలకు చిట్టూరి కృష్ణ ఆర్యజనని పేరుతో పౌష్టికాహారం అందిస్తూ, ఎటువంటి ఆసరా లేని 18 మందికి గత 880 రోజులు పైగా నిరాటంకంగా రెండు పూటలా సరిపడే కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పన్ భోజన క్యారేజీలు అందిస్తూ, నిరుపేద ప్రతిభ కలిగిన విద్యార్థులను వల్లీబాబా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహిస్తూ, తాళ్ళరేవు మండలంలోనే కాకుండా జిల్లాలోనే ఉత్తమ క్లబ్‌గా 3 సార్లు గుర్తింపు పొందడం గర్వంగా ఉందని క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ పేరయ్య రాజు అన్నారు, అంటే తాళ్ళరేవు లయన్స్ క్లబ్‌కి ఇచ్చిన గౌరవంగా భావించాలని ఫస్ట్ విడిజి ఎలెక్ట్ చిట్నీడి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వపు గవర్నర్లు శర్మ, రంగారావు, వెంకటేశ్వర్లు, బాదం బాలకృష్ణ, బి వియన్.రెడ్డి, కృష్ణమూర్తి, అనీల్ షేట్, వేలూరి సూర్యనారాయణ, వజ్రపు కోటేశ్వరరావు, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ ఫార్వర్డ్' తో దేశానికే మార్గదర్శకం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో 'ఫ్యూచర్ ఫార్వర్డ్' ప్రోగ్రాం ద్వారా సాంకేతిక ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా మార్గదర్శిగా నిలుస్తూ నూతనంగా అవతరిస్తుందనీ గోదావరి గ్లోబల్ విశ్వవిద్యా లయం (జిజియు)ప్రో ఛాన్సలర్ కె.శశికిరణ్ వర్మ అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్ వర్సిటీలో జిజియుతో ప్రపంచ ఐటీ బహుళజాతి సాంకేతిక సంస్థల్లో దిగ్గజ సంస్థయైన ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్ కార్పొరేషన్ (ఐబీఎం)తో అవగాహన ఒప్పందం (ఎంవోయు) చేసుకుంది. దీనిలో భాగంగా సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఇరు సంస్థల ప్రతినిధులు ఒకరికొకరు ఒప్పంద పత్రాలు అందుకున్నారు. తొలుత జిజియు ప్రో ఛాన్సలర్ కే.శశికిరణ్ వర్మ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు.చంద్రశేఖర్, ఐబీఎం ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ బిజినెస్ డెవలప్మెంట్ అండ్ క్లైంట్ రిలేషన్షిప్ లీడర్ హరి రామ సుబ్ర మణియన్, డెలివరీ హెడ్ వికారుద్దీన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శశి కిరణ్ వర్మ మాట్లాడుతూ ఈ ఎంవోయు భవి ష్యత్తులో జిజియు ఐబీఎం మధ్య ముఖ్యమైన విద్యా సహకారంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ విద్యార్థులకు నూతన విద్య విధానాలు అందిస్తమ న్నారు. ఐబీఎం ఉభయ తెలుగు రాష్ట్రాలలో జిజియూ తోనే ఎంఓయూ చేసుకుందని స్పష్టం చేశారు.పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలతో జిజియు విద్యార్థులు ఇతర వర్సిటీల విద్యార్థుల కంటే ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతోనే తాము ఐబీఎంతో ఎంఓయూచేసుకున్నట్లు శశికిరణ్ వర్మ తెలిపారు. ఈ కోర్సులు విద్యా, పరిశ్రమ అవసరాలను సమ్మిళితం చేస్తాయ న్నారు. జీజియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. చంద్రశేఖర్, ప్రో ఛాన్సలర్ డాక్టర్ కేవీబీ రాజు, రిజిస్ట్రార్ డాక్టర్ పి ఎంఎంఎస్ శర్మ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎర్త్ మూవర్స్ కార్మికుల చర్చలు సఫలం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో పది రోజులుగా నూతన వేతన ఒప్పందం కోసం సమ్మె చేస్తున్న ఎర్త్ మూవర్స్ కార్మికులతో సోమవారం క్వారీ అండ్ క్రషర్ ఓనర్స్ అసోసియేషన్ కార్మికులతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. నూతన వేతన ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతె సమ్మె ముగిసింది గతంలో ప్రోక్లిన్ ఆపరేటర్. కు యిస్తున్న నెల జీతాలుపై రూ.2900, రోజు వారి బేటాలపై రూ.50 పెంచుట. సంక్రాతి పండుగ సందర్బంలో ఒక నెల వేతనంతో పాటు, ఒక జత బట్టలు, కార్మికులులను తొలగిస్తే చేసిన కాలానికి నష్ట పరిహారం ఇచ్చుటకు కార్మికులకు సెలవు కావాల్సినప్పుడు ముందుగా యజమానులకు తెలియ పర్చాలని, తదితర అంశాలపై వేతన ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ వేతన ఒప్పంద మూడు సంవత్సరములు అమలులో ఉండునట్లు అగ్రిమెంట్ రాసుకోవడం జరిగింది. ఈ చర్చల్లో ఐఎఫ్ టియు నాయకులు నాగేశ్వరావు, రమేష్, కమిటీ నాయకులు హరగోపాల్, ఆర్య గణపతి, యజమానుల తరపున అసోసియేషన్ అధ్యక్షులు ఆంద్రు అనిల్, ముదునూరి సూర్యనారాయణ రాజు, మధు అనంత్ రెడ్డి, చిన్ని పాల్గొన్నారు.

మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ బాజ్జీ

విశాలాంధ్ర - కడియం : కడియం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడుగా కడియపు సావరం గ్రామానికి చెందిన షేక్ బాజ్జీ ఎన్నిక య్యారు. గతంలో కోఆప్షన్ సభ్యుడుగా ఉన్న షేక్ వల్లీ శ్రీనివాస్ మృతి చెందటంతో ఈ స్థానానికి కాళీ ఏర్పడింది. నోటిఫికేషన్ విడుదల కావడంతో జనసేన పార్టీ కి చెందిన షేక్ బాజ్జీ నామినేషన్ వేశారు. ఇతరులు ఎవరు నామినేషన్ వేయకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. దీనితో కడియం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులుగా షేక్ బాజ్జీ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి గిరి, ఎంపీడీవో కె రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా షేక్ బాజ్జి కి పలువురు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ-టౌన్ హాల్ సెంటర్‌లో మోటార్ సైకిల్/కార్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్‌గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని, సెల్ ఫోన్లో మాట్లాడుత డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. వీయాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేశారు.

మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం ధూమంతన గూడెం జనసేన పార్టీ, సాయి ప్రాపర్టీస్అండ ప్రాజెక్ట్ ఎర్రచందనం ఫామ్ ల్యాండ్ కంపెనీ ఆధ్వర్యంలో ధూమంతునిగూడెంలో సోమవారనాడు ఎంపీపీ మెయిన్ పాఠశాల వద్ద సోమవారం మెగా వైద్య శిబిరం గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించడానికి తమ జనసేన పార్టీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు ముఖ్యంగా ధూమంతునిగూడెం గ్రామంలో గ్రామ జనసేన పార్టీ సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్ ఎర్రచందనం ఫామ్ ల్యాండ్ కంపెనీ సంయుక్తంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది రోగులకు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు, షుగర్ బిపి, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ధనుంజయ, డాక్టర్ సౌజన్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రాపర్టీస్ సీనియర్ డైరెక్టర్ కొండూరి ఆనంద్, జనరల్ మేనేజర్ పినిశెట్టి పవన్, సేల్స్ మేనేజర్ ఆకుల వెంకటేశ్వరరావు, హాస్పటల్ సీఈవో గండేపూడి సురేష్, దోమంతనిగూడెం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు గుడిసె పూసి వెంకటరత్నం, పల్లంట్ల పాండు, అయినాల నరసింహమూర్తి, కృష్ణపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, దుమ్మంతును గూడ సర్పంచ్ శ్రీరంగం రామలక్ష్మి, ఉపసర్పంచ్ మింటిమి మరియమ్మ, దుమ్మంతారావు సుబ్బారావు, ఆకుల నాని అడబాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి డి సువర్ణ రాజును ఘనంగా సత్కరించారు.

ప్రజా రవాణా కేంద్రాల్లో తనిఖీలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, ప్రజా రవాణా కేంద్రాల్లో బస్టాండు, రైల్వే స్టేషన్లు తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీసులు. సోమవారం సాయం త్రం జిల్లా వ్యాప్తంగా ఉన్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు బహిరంగ ప్రదేశాల్లో ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, సంచు లను తనిఖీలు చేసి, అనుమానాస్పద/ కొత్త వ్యక్తుల యొక్క వివరాలను అడిగి తెలిసుకున్నారు. ప్రయాణి కులకు ఎటువంటి అనుమానాస్పద వస్తువు కనిపిం చినా, లేదా ఎవరినా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో బాంబు నిర్వీర్య విభాగం, పోలీస్ జగిలాలు, ప్రత్యేక పోలీస్ బృందాలు, స్థానికపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణంపై ప్రణాళికలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో బహువార్షిక ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్. బహువార్షిక ఉద్యాన పంటల సాగు (పెరినియల్ క్రాప్స్) పై జిల్లా వ్యవసాయం, ఉద్యాన, డ్వామా, డీఆర్డీఏ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని బహువార్షిక ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారిపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. బహువార్షిక ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతుకు ఆర్థికంగా బలం చేకూరుతుందన్నారు. ఆయిల్ పామ్ వంటి బహువార్షిక పంటలను ప్రోత్సహించడం ద్వారా జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపొందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో 10,616 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగుకుగాను 6 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఇందుకు డ్వామా, డీఆర్డిఏ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే

రైతులు తప్పనిసరిగా నీటీ గుంతలు (ఫారంపాండ్స్) ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలు బలంగా పెరుగుతాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ నీటి గుంతలు ఏర్పాటుకు అవసరమైన తోడ్పాటున ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ విజయ్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్ మల్లికార్జున రావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, డీఆర్డీఏ పీడి జీ శ్రీనివాసరావు ఇతర ఉద్యానశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు తిరంగా యాత్ర ర్యాలీ

విశాలాంధ్ర - కడియం : ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా, కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు, సోమవారం సాయంత్రం, మండల కేంద్రమైన కడియం గ్రామంలో దేవి సెంటర్ నుండి భాస్కర్ సెంటర్ వరకు త్రివిధ దళాలకు మద్దతు పలుకుతూ, వంద అడుగుల పొడవున్న జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ భారత రక్షణ వ్యవస్థ పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పి

కొట్టిందని, భారత వాయుసేన పాకిస్థాన్ లోని వైమానిక స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలిచ్చిన భారత సైనికులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యాయమానికి సమయం కేటాయించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్, పల్లంట్ల ఎం.పి.పి స్కూల్ ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలకు హైదరాబాద్ నుండి ఫిటెనెస్, జుంబాడాన్స్ ట్రైనర్ డాక్టర్ గుత్తా రమాదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు వివిధ పాశ్చాత్య నృత్యరీతులందు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రతి తల్లీ వ్యాయామానికి సమయం కేటాయించి తమకుటుంబ ఆరోగ్యానికి మార్గదర్శి కావాలని, తల్లిదండ్రులు పిల్లలతో కలసి యోగా, నృత్యం వంటివి సాధన చేయడం ద్వారా కుటుంబ బాంధవ్యం పెంపొంది పిల్లల్లో ఆత్మస్థైర్యం

పెరుగుతుందన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు, సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకుండా వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేవిధంగా వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో నలమాటి లలిత, ఆచంట నెహ్రూ, యు. కృష్ణారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తి కొనసాగిద్దాం

విశాలాంధ్ర - కాకినాడ : స్వాతంత్ర్య సమర యోధుడు, దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం నగర కమిటీ సభ్యుడు కే సత్తిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పివి రాఘవులు, వర్మ, కర్రినాగేశ్వరరావు తదితరులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి బేబీ రాణి మాట్లాడుతూ చిన్న వయసులోనే కుల వివక్షను వ్యతిరేకించి సుందరయ్య చరిత్ర సృష్టించారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో యువకుడిగా పాల్గొని తదుపరి కమ్యూనిస్టుగా మారి సీపీఎం తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. భారత పార్లమెంటులో తొలి ప్రతిపక్షనేతగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రజావాణి వినిపించారన్నారు. దేశంలో భూ సంస్కరణలను ఎజెండాలోకి తీసుకొచ్చిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య స్వయంగా నాయకత్వం వహించారని తెలిపారు. వ్యక్తిగత జీవితంలో నిజమైన

కమ్యూనిస్టుగా కార్యాచరణ చేపట్టిన సుందరయ్య తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియా డారు. సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కష్టజీవుల రాజ్యం కోసం నిరంతరం శ్రమించిన సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి నేటితరం కమ్యూనిస్టులు కృషి చేస్తామ న్నారు. నగరంలో సీపీఎం నిర్వహిస్తున్న కార్యక్రమాలను నగర ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కర్రి నాగేశ్వరరావు, కె వీరబాబు, వాసంశెట్టి చంద్రరావు, జోగా అప్పారావులు మాట్లాడుతూ సుందరయ్య జీవితంలో విశేషాలు వివరించారు. ఆయన స్ఫూర్తితో నగరంలో సీపీఎంని అభివృద్ధి చేసుకోవాల న్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్ రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్, నాగాబత్తుల సూర్యనారాయణలతో ఎం హర నాథ్, గోవిందరాజులు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన మట్టపర్తి రాంబాబు బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతాయని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పేద కుటుంబం కావడంతో వైద్యం నిమిత్తం దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆయన సొంత నిధులతో వైద్యఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేయగా వారు కృతజ్ఞతలు తెలియజేసారు. మరింతమంది దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర - కాకినాడ : వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా విద్యార్థిని, విద్యార్థులచే పుస్తక పఠనం, విద్యార్థులకు స్టూడెంట్ యాక్టివిటీ గేమ్స్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు దీ సూర్యనారాయణ విద్యార్థులకు స్టూడెంట్ గుడ్ హ్యాండ్ రైటింగ్ కోర్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్‌పై అవగాహన కల్పించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు వీ చిన్న బాబు విద్యార్థులకు సులువుగా కార్టూన్ బొమ్మలు వేయడం డ్రాయింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి(FAC) పాలంకి నాగ రాజు, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, రాజు, నాగేంద్ర కుమార్, దుర్గా ప్రసాద్, అరుణ, ప్రియదర్శిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తులు వారి జీవిత విశేషాలపై చర్చ

విశాలాంధ్ర-దేవరపల్లి : ఎర్నగూడెం శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మహోన్నత వ్యక్తులు వారి జీవిత విశేషాలు గురించి ఆంగ్ల అధ్యాపకులు ఈడూరి గంగరాజు విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మహోన్నత వ్యక్తుల ఆశయాలు వారి జీవిత చరిత్రలు తెలుసుకోవాలన్నారు విద్యార్థి దశ నుంచి మానవ విలువలు పెంచుకోవాలని అప్పుడే మంచి విజయాలు సాధించవచ్చు నన్నారు గ్రంథాలయాలలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయాధికారి అనిత మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ప్రతి విద్యార్థి వార్తాపత్రికలు చదవాలన్నారు. సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజిఎస్ కంపోస్టు పిట్స్

విశాలాంధ్ర : తాళ్లపూడి : ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ ద్వారా గ్రామాల్లో పాడి ఉన్న రైతుల పెరట్లోనూ ప్రజల స్వంత గృహాల్లోను కంపోస్టు పిట్స్ నిర్మించుకునే అవకాశం కల్పిస్తోందని తాళ్లపూడి మండల ఎంఆర్జిఎస్ ఏపిఓ సి.ఎచ్. రమాదేవి తెలిపారు. పాడి ఉన్న వాళ్లకు ఖాళీ స్థలం ఉంటే పోగు చేసిన పాడి పెంటతో కంపోస్టు తయారు చేసుకుని ఉపాధి, జీవనోపాధి రెండూ పొందవచ్చని తెలిపారు. వీటికి కావాల్సిన ఫిట్స్ తవ్వటానికి ఉపాధి దినాలు కల్పిస్తుం దన్నారు. ఫిట్స్ ద్వారా తయారైన కంపోస్టును వ్యవసాయం చేసుకోడానికి విక్రయించు కోవచ్చని అన్నారు. అలాగే గృహాల్లో చిన్న పరిమితిలో ఫిట్స్ తవ్వి కూరగాయ ముక్కలు మిగతా చెత్త వేసి కంపోస్టు తయారు చేసుకుని మొక్కలకు వేసుకోవచ్చని, లేదా రైతాంగానికి అమ్ముకోవచ్చని, రెండు రకాల ఫిట్స్ ప్రభుత్వం డిజైన్ చేసిందని అటు రైతులు, ఇటు గృహస్థులు ఈ కంపోస్టు ఫిట్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అనేక గ్రామాల్లో తమ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని, అవసరమైన వారు ఎన్.ఆర్.జి.ఎస్. సిబ్బందిని సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

ఆటో కార్మికులకు టీ షర్ట్‌ల పంపిణీ

విశాలాంధ్ర - సామర్లకోట : పెద్దాపురం నియోజకవర్గ బీజేపీ నాయకులు డా గొరకపూడి చిన్నయ్యదొర తండ్రి గొరక పూడి చక్రధర్ రావు 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సామర్లకోటలో సంపెంగ తోటలోని జిసి అపార్ట్మెంట్ వద్ద బీజేపీ నియోజక వర్గ నాయకులు డా గొరకపూడి చిన్నయ్యదొర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన తండ్రి చక్రధరరావు జ్ఞాపకం చేసుకుంటూ ఆయన స్వగృహం సందుగల తన తండ్రి చక్రధర రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆటో యూనియన్ కార్మికులకు ప్రధాని మోదీ ఫోటో ముద్రించిన టీ షర్ట్‌లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో సామర్లకోట బిజెపి పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, జనరల్ సెక్రటరీ జానీ మోసెస్, నాయకులు అడబాల వీరభద్ర రావు (ఉపాధ్యక్షులు), బిజెపి సీనియర్ నాయకులు, వల్లూరి బుల్లియ్య, ఆటో స్టాండ్ అధ్యక్షులు దొంకిన సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 8 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజానగరం : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 5న విజయవాడలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర తృతీయ కౌన్సిల్ మహాసభను ప్రతి ఒక్కరు జయప్రదం చెయ్యాలని రాజమండ్రి రూరల్ యూనిట్ తాలూకా అధ్యక్షులు ఎన్.వి.ఎస్ రాజు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన రాజానగరంలోని ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు.దీనిలో భాగంగా రాజానగరం మండల అభివృద్ధి అధికారి జె.ఎ. ఝాన్సీను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.ఎస్. విల్సన్ పాల్ ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ కౌన్సిల్ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ మరికొంత మంది మంత్రులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరవు తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సంవత్సర కాలం నుండి ఎదురుచూస్తున్న పెండింగ్ బకాయిలు ఐ.ఆర్, పి.ఆర్.సి ఇతర ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో భాగంగా ఈ కౌన్సిల్ మహాసభకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. యూనిట్ కార్యదర్శి పి.మురళి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హాజరయ్యే ఈ సమావేశంలో మన ఉద్యోగుల సంఖ్యాబలం చూపించడం ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ మహాసభ కు సంబందించిన పోస్టర్‌ను యూట్ ఇంచార్జి జిల్లా జాయింట్ సెక్రటరీ జె.రాజారావు యూనిట్ అసోసియేట్ ప్రెసిడెంట్ డా.టి. శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్.ఎన్.మౌర్య ఎం. సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు.

ఫేక్ ప్రకటనలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజాశక్తి విలేఖరి ముమ్మిడి లక్ష్మణ్‌ను కించపరుస్తూ, ఆయనను డీగ్రేడ్ చేస్తూ, అవమానం చేస్తూ ఫేక్ ప్రకటనలు ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మట్టి మాఫియా పై పోరాడుతున్న రైతులకు ముమ్మిడి లక్ష్మణ్ సంఘీభావం ప్రకటించడంతో అందుకు ప్రతి చర్యగా అతనిని కించపరుస్తూ దుష్ ప్రచారం చేస్తున్న వాళ్ళు మట్టి మాఫియాలే అన్నారు. ఆయన నకిలీ విలేకరి అని ప్రచారం చేస్తున్నారని అయితే ఆయన ప్రజాశక్తిలో గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్నారన్నారు. ఆయన నకిలీ విలేకరి కాదాని ప్రజాశక్తి విధానాలకు, విలువలకు కట్టుబడి ఈ కాలమంతటా సేవలు అందించారు, అందిస్తూ ఉన్నారన్నారు. ఆయనపై ఎవరో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు, ఆయనను అరెస్టు చేసినట్లు ఫోటో షాప్‌లో ఒక ఫేక్ పోస్టర్ తయారు చేశారన్నారు. పోలీసులు అరెస్టు చేయకుండానే చేసారని తప్పుడు ప్రకటన ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలన్నారు. ఈవిషయం పై తాము పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తున్నామన్నారు. మట్టి మాఫియాకు వ్యతిరేకంగా ప్రగల్ కొనసాగుతుందని, దువ్వ శేషబాబ్జి తెలియ చేశారు. కాకినాడ ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్ పై విలేఖరి కాదని దుష్ప్రచారం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది.

సుప్రీంకోర్టు తీర్పు అతిక్రమిస్తూ ...అనుమతులా?



విశాలాంధ్ర - సీతానగరం: సుప్రీంకోర్టు తీర్పు అతిక్రమిస్తూ ఆగమేఘాల పై అనుమతులా మంజూరు చేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికుల జనరల్ సెక్రటరీ, మాజీ సైనికుడు సూరెడ్డి శివ కుమార్ ప్రశ్నించారు. మండలంలో సింగవరం గ్రామ రెవెన్యూ పరిధిలో 86 ఎకరాల భూమిని ఇసుక తవ్వకాలకు అనుమతులు మంజూరు చేయడంపై శివకుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సింగవరం గ్రామ పరిధిలో ఇండియన్ ఆయిల్ పైప్ లైన్, మూడు హై టెన్షన్ వోల్టేజ్ విద్యుత్‌లైన్లు ఉన్నాయని వీటి పరిగణలోకి తీసుకోకుండా ఇసుక తవ్వకాలకు అనుమతులు ఎలా మంజూరు చేశారన్నారు. ఈ అనుమతులు మంజూరులో యుద్ధ ప్రాతిపదికన ఎవరి ప్రోత్సాహంతో మంజూరు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫ్యాన్ కమిటీలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం మాజీ సైనికుడు ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్న నియమ నిబంధనలు తుంగలోకి తొక్కుతూ ఈ అనుమతులను మంజూరు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక్కడ నుండి ఇసుక అనకాపల్లి పంపించడానికి ఇక్కడ పరిస్థితులు తెలియని ఆ జిల్లా కలెక్టర్ అనుమతులను మంజూరు చేయడంపై సందేహం వ్యక్తం చేశారు. వర్షాకాలం అవసరాల నిమిత్తం సీఎం, డిప్యూటీ సీఎంలు ఇసుకను నిల్వ ఉంచాలని ఆదేశించారు. వాటి పర్యావరణాన్ని హాని కలిగించే విధంగా అనుమతులు మంజూరు చేయమని ఎక్కడా చెప్పలేదన్నారు. ఇప్పటికే పర్యావరణ హాని కలిగించే విధంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.100 కోట్లు పెనాల్టీ విధించిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఇప్పటికీ మారకుండా మరల చేసిన తప్పులే చేయడం వలన ప్రభుత్వ ధనం పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ అనుమతులు మంజూరు చేసిన దగ్గరలోనే పోలవరం ప్రాజెక్టు ఉన్న విషయం అధికారులు గమనించాలన్నారు. దీనికి తోడు మా పోలాలు ఈ అక్రమ మైనింగ్ వల్ల కొట్టకొని పోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. వంగలపూడి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఇసుక తవ్వకాలుపై ఎన్జీటి నియమ నిబంధనలు అన్ని పర్తిస్తే యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుకోవచ్చని అన్నారు.

ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం

విశాలాంధ్ర - అమలాపురం : ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక గ్రామీణాభివృద్ధి కార్యక్రమమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ నుండి పథకం అమలు విధి విధానాలపై ఎంపీడీవోలతో ఆన్‌లైన్‌లో సమీక్షించారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా 50% కంటే ఎక్కువ ఉన్న గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడిందన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల కనీస అవసరాలు పూర్తిగా తీర్చబడేలా ఈ పథకం ద్వారా సమగ్ర అభివృద్ధి కల్పిస్తారన్నారు. సంస్థాగత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటుగా సామాజిక ఆర్థిక అసమానతలను తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. భారత్ నిర్మాణ్, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి పథకాలను ఈ గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు. షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను కోనసీమ జిల్లాలో 55 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 34 గ్రామాల కార్యాచరణ ప్రణాళికలు ఎంపీడీవోలు సమర్పించారని, మిగిలిన గ్రామాలు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించడానికి ఒక ముఖ్యమైన ప్రయత్నమని గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సామాజిక సమానత్వాన్ని ఈ సాధించడానికి ఈ ఆదర్శ గ్రామ పథకం ఉపకరిస్తుందన్నారు.

టయోటా కిర్లోస్కర్ మోటార్ మెగా సమ్మర్ సెలబ్రేషన్' ప్రకటించిన

రాజమండ్రి: ఈ సీజన్ కోసం తమ 'మెగా సమ్మర్ సెలబ్రేషన్' ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుందని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ సౌత్ రీజియన్ చీఫ్ రిప్రజెంటేటివ్ వైస్‌లైన్ సిగామణి చెప్పారు. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీ యమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుందన్నారు. మెగా సమ్మర్ సెలబ్రేషన్' లో భాగంగా తమ 'కస్టమర్-ఫస్ట్' సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం అన్నారు. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ మరియు సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం లక్ష్యం అన్నారు. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని, ఈ వేడుకలో భాగంగా, తాము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నామన్నారు. తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా మనశ్శాంతితో ఈ వేసవిలో డ్రైవ్ చేయవచ్చు అని చెప్పారు.

మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం సిటీ : మైనారిటీల సంక్షేమానికి... అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు.సోమవారం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, రాజమండ్రి సిటీలో వక్ఫ్ ఆస్తులైన ఈద్గా, ముస్లీం బరియల్ గ్రౌండు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వీటిని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈద్గా, ముస్లిం బరియల్ గ్రౌండుకు అధికారికంగా మంచి కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఆయా కమిటీలకు అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లాతో కలిసి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో నగరంలోని ముస్లిం బరియల్ గ్రౌండును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అక్కడ అధ్వానంగా అడవిలా

తయారై ఉందన్నారు. రెహమత్ నగర్ షాదీఖానాకు శంకుస్థాపన చేసినా గత పాలనలోని ప్రజాప్రతినిధులు వాటిని పూర్తి చేయలేదని గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తి చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ కమిటీలు, కమిటీ సభ్యులు ముస్లీం సోదరుల అభ్యున్నతికి పాటుపడలని ఆకాంక్షించారు. రెహమత్ నగర్ షాదీఖానాకు నిధులు గతంలో తెలుగుదేశం హయంలో మంజూరై శంకుస్థాపన కూడా చేస్తే నిర్మాణం చేయకుండా గత పాలకులు గాలికి వదిలేశారని విచారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యక్తం చేశారు. మసీదులు, షాదీఖానాల అభివృద్ధికి గతంలో శాంక్షన్ మళ్ళీ పొందడానికి తిరిగి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. కమిటీల్లో నియమితులైన ముస్లీం నాయకులు అబ్దుల్లా, అస్లాం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామన్నారు. ఈద్గా, ముస్లీం బరియల్ గ్రౌండు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. తమను ఈ కమిటీల్లో నియమించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు కూటమి ప్రభుత్వానికి వారంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈద్గా కమిటీ కి అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ పాషా, ఉపాధ్యక్షుడు సయ్యద్ మహబూబ్ హుస్సేన్, కార్యదర్శి ఎండి ఆరీఫుద్దీన్ తదితరులు, బరియల్ గ్రౌండు కోసం అధ్యక్షుడిగాఎస్.కె. అమీర్ రాజా, ఉపాధ్యక్షుడు యం.డి నజీరుల్లా ఖురేషి, కార్యదర్శి సయ్యద్ మదీనా, తదితరులు నియమితులయ్యారు. కార్యక్రమంలో బషీర్, మహబూబ్ జానీ, మహబూబ్ ఖాన్, ఖాన్ బాబు, అప్సరి, అహ్మదున్నీసా, జనసేన లిమ్రా బాషా, బషీర్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

విశాలాంధ్ర - కొవ్వూరు : డివిజన్ లో ప్రజల ఎటు వంటి సమస్యలనైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని కొవ్వూరు ఆర్డీ వో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకోసం- పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం పది అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారు లు మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజ రయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వ డం కోసం "1100 - మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు. మీకోసంలో వచ్చిన అర్జీల వివ రాలు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాస్ దొమ్మేరు గ్రామంలో 9వ వార్డులో డ్రైనేజీ నిర్మిం చాలని అర్జీ సమర్పించుకు న్నారు.తాళ్లపూడి మండలం

తిరుగు డు మెట్ట గ్రామానికి చెందిన ఈడూరి వెంకట కృష్ణారావు, నా స్థలం సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సామర్లకోట-కాకినాడ

రహదారి మూసివేత

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ రహదారి ఈనెల 21వ తేదీ నుంచి 24వ వరకు నాలుగు రోజుల పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూసివేస్తున్నట్లు సామర్లకోట ట్రాఫిక్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అడపా గరగారావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగరమాల ప్రాజెక్టు పనులలో భాగంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో సామర్లకోట-కాకినాడ రహదారి పై వంతెన నిర్మిస్తున్న కారణంగా నాలుగు రోజుల పాటు రహదారని మూసివేసి వాహనాలను ప్రత్యమ్నాయ మార్గం ద్వారా ట్రాఫిక్ మళ్ళించనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణకు గాను వాహనాలను ఎడిబి బైపాస్ రోడ్డు మీదుగా ఉండూరు, పనసపాడు, గైగోలుపాడు, సర్పవరం మీదుగా కాకినాడ వెళ్ళాలని, అదేవిధంగా కాకినాడ నుంచి వచ్చే వాహనాలు కూడా అదే రహదారిలో రావాలని ఆయన వివరించారు. వెంకట కృష్ణ రాయపురం వెళు ళ్ళ వాహనదా రులు బైపాస్ రోడ్డు లోని ఉండూరు జంక్షన్ నుంచి వెళ్ళవలసింది గా ఆయన తెలిపారు. అలాగే ఈనెల 27, 28 తేదీలలో మండలంలోని అచ్చంపేట సెంటర్ నందు వంతెన నిర్మిస్తున్న కారణంగా రెండు రోజుల పాటు ఎడిబి బై పాస్ రోడ్డు మూసివేసి, ఆ వైపుగా వెళ్ళే వాహనాలు కెనాల్ రోడ్డు మీదుగా పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు, ప్రయాణీకులు, వాహన దారులు పోలీస్ అధికారులకు, ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ గారగారావు కోరారు.

ప్రమాదకరంగా

మ్యాన్ హోల్

విశాలాంధ్ర - కడియం : మండల కేంద్రమైన కడియం గ్రామంలో, పంచాయతీ సమీపంలో మూడు రోడ్ల కూడలి వద్ద మ్యాన్ హోల్ ప్రమాదకరంగా ఉంది. దగ్గర వరకు వస్తే గాని, ఇక్కడ మ్యాన్ హోల్ ఉందని సంగతి తెలియడం లేదు. కనీసం మ్యాన్ హోల్ ఉందని తెలియజేస్తూ సూచికలు లేక పోవడం గమనార్హం. ఇదే దారిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గ్రంథాలయం, సచివాలయం, రిజిస్టర్ ఆఫీస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రెండు కళ్యాణ మండపాలు, దేవాలయం, స్థానిక ఎంపీపీ, ఉపసర్పంచ్ నివాసాలు ఉన్నాయి. రోజంతా అధిక శాతం ప్రజలు ఈ దారిలోనే ప్రయాణిస్తూ ఉంటారు. ఇంత జన సంచారం, అనేక అధిక ప్రాధాన్యతలు వున్న ఈ రోడ్డులో ప్రమాదం పొంచి వున్నా, అధికారులు కనీసం స్పందించక పోవడాన్ని స్థానికులు తప్పు బడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

21 నుంచి జూన్ 21 వరకు యోగ శిక్షణ

విశాలాంధ్ర - అమలాపురం : 21 నుంచి జూన్ 21 వరకు అంతర్జా తీయ యోగా డేను పురస్కరించుకుని మండల, గ్రామ, వార్డు స్థాయిలలో ఐదేసి రోజులపాటు యోగ శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించాలని మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె విజయానంద్, ఇతర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లుతో ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ విధి విధానాలు, అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నెలరోజులపాటు యోగా కార్యక్రమాల నిర్వహణ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్, దీపం 2 సబ్సిడీ రాయితీలు చెల్లింపు అంశాలపైప్రజా సంతృప్తి స్థాయిలు, జిల్లా కోర్టులలో మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాల పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం అధ్యక్షతన రాష్ట్ర ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ఏర్పాటు చేశారని విధి విధానాలపై అధికారులు అవగాహన పెంపొం దించుకోవాలన్నారు రాష్ట్ర ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, ప్రాజెక్టులు, పెట్టుబడుల సత్వర కార్యాచరణ కోసం ఏర్పాటు రూ.50 కోట్లు దాటిన ప్రాజెక్టులపై పర్యవేక్షణ వ్యవస్థ వేగంగా కార్యరూపం దాల్చేలా చూసేందుకు ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూపును నియమించిందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ లక్ష్యసాధనలో భాగంగా దీన్ని ఏర్పాటు చేసిందని పలు జిల్లాలలో 50 కోట్లు పెట్టుబడి దాటిన ప్రాజెక్టులపై ఈ గ్రూపు మానిటరింగ్ చేస్తుందన్నారు. ప్రాజెక్టుల్ని ఆచరణలోకి తేవడంలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని పరిష్కరించి అడ్డంకులు తొలగించడం, అనుమతులు, క్లియరెన్సు వేగంగా వచ్చేలా చూడటం వంటి బాధ్యతల్ని నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వ్యవహరించే ఈ గ్రూపుకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఉపాధ్యక్షులుగా ఉంటారన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు, ఆ యుష్, స్పోర్ట్స్ యోగా నిపుణులు అందరూ సమన్వయం వహించి ఆరోగ్య శైలిలో యోగ విలువను, ప్రభావాన్ని వెలుగెత్తి చాటాలన్నారు. యోగ శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచ డానికి ఒక అద్భుతమైన మార్గమన్నారు. ప్రతి అధికారి తమ స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుప రచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి డిఆర్ఓ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ జిల్లా కార్యవర్గం, సమితి సమావేశం

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 20 మంగళవారం ఉదయం 10 గంటలకు సీపీఐ జిల్లా కార్యవర్గం, పార్టీ జిల్లా సమితి సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని, సభ్యులు సకాలంలో పార్టీ సభ్యత్వం, లిస్టులు తీసుకుని సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 8 అర్జీలు

విశాలాంధ్ర- భీమవరంటౌన్: పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో 8 ఫిర్యాదులు అందాయని వాటిని పరిశీలన చేసి సత్వరమే పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వి.భీమారావు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వరరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శ్రీమతి అహ్మదున్నీషా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.